# కళ్ళు!



బస్ స్టాండ్‌లో రిక్షా దిగి అతనికి డబ్బులిచ్చాను. అక్కడ నేను ఎక్కాలనుకున్న బస్సు రెడీగా కనిపించింది. నేను సూట్‌కేస్ తీసుకుని పరుగులాంటి నడకతో బస్సు ఎక్కాను. బస్సు అప్పటికే జనాలతో ఫుల్ అయింది. బస్సులో నిలబడడానికి కూడా చోటు లేదు. అయినా నేను అలాగే నిలబడి వున్నాను. ఎందుకంటే ఈ బస్ మిస్ అయితే మళ్ళీ రెండు గంటల వరకూ బస్ లేదు. కాసేపటికి బస్సు బయలుదేరింది. కొంత దూరం వెళ్ళాక కండక్టర్ బస్సును ఆపమని విజిల్ వేశాడు.

కండక్టర్ అందరికీ టికెట్లు ఇస్తున్నాడు. ఇంతలో ఒకతను "అయ్యో! నా పర్సు పోయింది! ఎవరికైనా దొరికిందా?" అని గాభరాగా అడుగుతున్నాడు. బస్సు ఎక్కేప్పుడు ఏ జేబు దొంగో కొట్టేసి వుంటాడని అందరూ వూహించారు.

అతను కండక్టరుతో "నేను అర్జంటుగా హాస్పిటల్‌కు వెళ్ళాలి! మా చెల్లాయికి కాన్పు అయింది! ఈ మందులు ఇవ్వకపోతే ఆమెకు చాలా ప్రమాదమట!?" అని చెబుతూ కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు. "ఎవరైనా ఇతనికి సహాయం చేయండి?" అని అన్నాడు కండక్టర్. అయ్యో అని సానుభూతి చూపించారే కానీ ఎవ్వరూ అతని టికెట్టుకు సహాయం చేయలేదు!

"వచ్చే స్టేజిలో చెకింగ్ వుంది! మీరు టికెట్టు తీసుకుంటారా? లేక దిగిపోతారా!?" అని కండక్టర్ అతనితో అన్నాడు.

ఇదంతా చూస్తున్న నాకు సహాయం చేయాలనే అనిపించింది. కాని నా దగ్గర టికెట్టుకు పోను అర్ధరూపాయే మిగిలింది. అతను చేసేది లేక బస్సు దిగిపోదల్చుకున్నాడు. ఇదంతా విన్న అడుక్కునే ఒక గుడ్డివాడు "మీరు ఏమీ అనుకోకపోతే, మీకు ఎంత కావాలో తీసుకోండి?" అని గిన్నె సాచాడు.

అతను తీసుకోవాలా వద్దా అని సంశయించాడు. "నా లాంటి బిచ్చగాడు మీకు సహాయం చేయడమేమిటా అని సందేహిస్తున్నారా బాబయ్యా!? మళ్ళీ నా డబ్బులు నాకిచ్చేయండి! నేను ఇందాక మనం ఎక్కిన బస్ స్టాండ్‌లోనే అడుక్కుంటుంటాను! ఈ రోజు పక్క వూర్లో జాతర వుందని తెలిసి అక్కడ అడుక్కోవడానికి వెళుతున్నాను!!" అని ఆ గుడ్డివాడు అన్నాడు.

అతను ఇంకేమీ సంకోచించక ఆ గిన్నెలో కావలసిన డబ్బులు తీసుకుని కండక్టరుకు ఇచ్చి అతను వెళ్ళవలసిన చోటు చెప్పాడు. టికెట్టు తీసుకున్నాక అతను ఆ గుడ్డివాడి చేతులు పట్టుకుని కృతజ్ఞతలు చెప్పుకున్నాడు.

ఈ సంఘటనతో అందరికీ తల దించుకునేంత పని అయింది. అడుక్కునే గుడ్డివాడైనా అతను చేసిన మేలుకు నా కళ్ళు చెమర్చాయి. అప్పుడనిపించింది మంచితనం అన్నీ వున్న మనుషులలో వుండదని, గుడ్డివాడైనా అతనిలోనే మంచితనం, మానవత్వం వున్నాయని గ్రహించాను. ఈ లోగా బస్ స్టార్టయింది. నా అర్ధ రూపాయి ఆ గుడ్డివాడి గిన్నెలో వేశాను.

— యు.విజయశేఖరరెడ్డి


**అదృష్టరాయి (భాగ్యరత్నం) ధర రూ. 20-00.**
**అనుకూలించనివారి డబ్బు వాపసు ఇవ్వబడును. (1-1-90 వరకు మాత్రమే)**

సికింద్రాబాద్ ఎగ్జిబిషన్ పెరేడ్ గ్రౌండ్స్, సికింద్రాబాద్-500 003
5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు

మా యొక్క నివాసం: ఢిల్లీ లాడ్జ్ రూం నెం.1, [illegible]
ఎదురుగా, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్, ఫోన్: 77827,
10 గంటల నుండి 3 గంటల వరకు.

మానవుని గ్రహాలలో సంభవించే సంకటాల నుండి విముక్తులు కావడానికి ప్రభావశాలి శాస్త్రీయ రత్న (శిల). ప్రతి మానవుడు తన జీవితమును సుఖ సంతోషాలతో గడపాలని తాపత్రయపడతాడు. కాని గ్రహాల లక్షణాల వలన ఆయన చేసే పనులు వృథా అవుతాయి. అందుకు ఆయన నిరాశ చెందుతాడు. కొందరు సాధులకు, సంతులకు ఎంతో డబ్బు ఖర్చు పెడతారు, కాని ఫలితం శూన్యం. ఇది సాధారణంగా మధ్యతరగతికి చెందిన వారికే ఈ గ్రహాలు పీడిస్తాయి. దీనికి అతి తక్కువ ధరలో రత్నం ఇస్తాము. దీని ఉపయోగమువలన మానవునికి ఎటువంటి కష్టాలను రాకుండా చూస్తుంది. ఇంతవరకు మా దగ్గర రత్నం (శిల) తీసుకున్నవారు సుఖంగా వున్నారు. ఈ రోజే కలుసుకోండి. 30 రోజులలో అదృష్టం తెలుసుకోండి. కుండలి యొక్క గ్రహాలు మారుతుంటాయి. కాని జన్మరాశి (చంద్రరాశి) నక్షత్రం మాత్రం మారదు. అది చచ్చేంతవరకు అదే రాశి వుంటుంది. మేము జన్మరాశిపై రత్నం ఇస్తాము. జన్మనామం, జన్మకుండలి తెలియనివారికి కూడా నామరాశిపై భాగ్యరత్నం ఇస్తాము. దీని వెల 20/- రూపాయలు మాత్రమే. దీనిని 30 రోజులు మన దగ్గర వుంచుకోవాలి. 30 రోజులలో మీకు అనుభవము కానియెడల మీరు కట్టిన రూపాయలు వాపసు ఇవ్వగలము. మేము ఇక్కడ లేకున్నను మా ముఖ్య కార్యాలయమునకు వ్రాసిన కూడా మీకు మీ డబ్బు ఎం.ఓ. ద్వారా అందుతుంది మరియు కావాలన్నవారు పోస్టుకార్డు వ్రాసిన చాలు. మేము వి.పి.పి ద్వారా భాగ్యరత్నమును పంపించగలము.

ఉపయోగించే రీతి:

లక్కీ భాగ్యరత్నం (శిల) తీసుకున్నవారు గురువారం లేక సోమవారం రోజున ఉదయం స్నానం చేసి భాగ్యరత్నమును పాలు మరియు నీళ్ళతో అభిషేకం చేసి అగర్‌బత్తి సాగవేసి తమ కుల దేవుని స్మరించి రత్నమును తావిజ్‌లాగా ఎక్కడైనను 30 రోజుల వరకు కట్టుకోవలెను. మీ యొక్క పనులు అనుకూలం అయినచో ఆ రత్నమును ఉంగరములో అమర్చుకోగలరు. దీనికి ఏవిధమైన మడి, ముట్టుడు లేదు. దీనిలో మంత్రము తంత్రము ఏమాత్రం లేదు. శాస్త్రీయ ప్రయోగముద్వారా ఇస్తాము. ఆడవాళ్ళు బహిష్టు సమయంలో కూడా వుంచుకొనవచ్చు. ఇతర రత్నములనైనను వుంచుకొనవచ్చు.

ముఖ్య కార్యాలయము:

రాంరత్న ఆస్ట్రోలోజికల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, 27, నీల్ తరంగ్ ఫ్లాట్స్, నిజాంపూర్, బరోడా-390 002